పేరు	:	వారణాసి సూర్యకుమారి
జననం	:	1941
తల్లిదండ్రులు	:	భాగవతి సుబ్బారావు గారు,సత్యవతి గారు
జన్మస్థలం	:	ద్రాక్షారామం
భర్త	:	శ్రీ వారణాసి లక్ష్మీ జయప్రదన్ (మేజర్)
పిల్లలు	:	నలుగురు
పెద్ద అమ్మాయి	:	డా॥ శోభ - అల్లుడు - డా॥బి.డి.సి.ఎన్. ప్రసాద్
చిన్న అమ్మాయి	:	డా॥ శైలజ - అల్లుడు - డా॥ ఎస్.వి. రమణ
పెద్ద అబ్బాయి	:	డా॥ పినాకపాణి - కోడలు - డా॥నాగలక్ష్మి
చిన్న అబ్బాయి	:	డా॥ చక్రపాణి - కోడలు - డా॥ శ్రీదేవి
మనుమలు	:	వంశీ, వరుణ్
మనుమరాండ్రు	:	నీలోత్పల, మనోజ్ఞ, వర్షిణి, హర్షిణి
రచనలు	:	గోవిందశతకము,శ్రీరామకథాసుధ, సూర్యకిరణాలు (పద్యకవితలు) 'వేణునాదము' (ద్విపద కావ్యము), 'మానినీ మానసం', కథానికలు, 'సూనృతమంజరి' కంద శతకము
పురస్కారం	:	'ఆంధ్రసారస్వత సమితి' ఉగాది పురస్కారం, పద్య రచనకు 2009లో 'సాహితీ మిత్రులు' సంస్థ తరుపున మిత్రులందరు 'కొత్తపూలు' కవితల సంకలనం 'అంకితం' యివ్వడం. 'మన బందరు' పుస్తకమునకు గౌరవ సంపాదకత్వం వహించుట. ప్రభుత్వం 2011 ఉగాది పురస్కారం.
ఆకాంక్ష	:	ఇంకా ఎన్నో ఎన్నో వ్రాయాలని
ఇతరములు	:	1. ఆంధ్ర సారస్వత సమితి, సాహితీ మిత్రులు, ఉదయ నడక మిత్రమండలిలో శాశ్వత సభ్యత్వం 2. ఉదయ నడక మహిళా విభాగం ప్రెసిడెంటుగా, మహిళా మండలిలో ప్రెసిడెంట్‌గా సేవా కార్యక్రమాలు నిర్వహించడం.



ఆదర్శ రామా!


(కంద శతకము)



వారణాసి సూర్యకుమారి

ఆదర్శ రామా!

కంద పద్యాల శతకం



శ్రీమతి వారణాసి సూర్యకుమారి

సాహితీ మిత్రులు

రి.నెం. 203/2001, స్థా: 1981

మచిలీపట్నం

Aadarsa Raamaa

Kanda Padyaala Sathakam

By

Smt. Varanasi Surya Kumari

Publication : Sahithee Mitrulu, Machilipatnam

Publication No. : 83

Price : 20/-

Copies : 500,

Printed in : June 2011

For Copies

Smt. Varanasi Surya Kumari

Door No : 21-562/3, Parasupet,

MACHILIAPTNAM.

Cell : 9849319423

08672 - 251741

Printed at :

MSR GRAPHICS

Machilipatnam.98857 04424

చిత్తశుద్ధి ఉన్న కవయిత్రి కవిత్వం

కవి తాను నిజంగా నమ్మిన విషయాలను తన కవిత్వంలో పలికించాలి. నమ్మిన దానినే కవిత్వంగా రాస్తూ జీవితంలో ఆచరిస్తూ ఉండే సజ్జనులు కొందరే ఉంటారు. అలాంటి కొందరిలో వారణాసి సూర్యకుమారి గారు కూడా ఒకరు. ఆమె మంచి భక్తురాలు. తాను నమ్మిన భక్తి భావాల ధారలోనే అనేక కవితల సంకలనాలు వెలువరించారు, వెలువరిస్తున్నారు, వెలువరిస్తారు కూడా.

శ్రీరాముడిని ఆమె బాగా నమ్మారు. ఈనాటి సమాజానికి కూడా రాముడు అనేక విషయాల్లో ఆదర్శ పురుషుడని ఆమె ప్రగాఢ విశ్వాసం. అందుకే "ఆదర్శరామా" అనే పేరుతో అద్భుతమైన శతకం రాసారు. ఈ శతకంలో రాముడి ఆదర్శ గుణాలను కవయిత్రి వారణాసి సూర్యకుమారి గారు చక్కగా విశదీకరించారు.

ఈనాటి నాయకులు రాముడ్ని ఆదర్శంగా తీసుకోవాలని, మంచి పరిపాలన అందించాలని ఆమె అనేక పద్యాలలో కోరారు. ఈనాటి బిడ్డలు రాముడిలాగా మంచి కొడుకు లక్షణాలు అలవరచుకోవాలని మరికొన్ని పద్యాలలో గుర్తు చేసారు. ఈనాటి భర్త రాముడి దగ్గర మంచి భర్త లక్షణాలు నేర్చుకోవాలని అనేక పద్యాలలో ఆమె కోరుకుంటున్నారు. మంచి మిత్రుడి లక్షణాలు. మంచి శిష్యుడి లక్షణాలు. మంచి అన్న లక్షణాలు,... ఒక్క ముక్కలో చెప్పాలంటే మంచి మనిషి లక్షణాలు ఒక్క రాముడిలోనే ఉన్నాయని, వాటిని మనం నేర్చుకోవాలని ఆమె మనకు తెలియ చేస్తున్నారు. మంచి మనిషి లక్షణాలను మరచి పోతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఇలాంటి శతకం చాల అవసరం.

సూర్యకుమారి గారు ఇదివరకే కంద పద్యాల శతకం ఒకటి రాసి ఉన్నారు. ఇపుడు ఈ శతకంలో కంద పద్య రచనలో మరికొంత విలక్షణత ప్రదర్శించారు. ఆమె పద్యాల నిండా ద్రాక్ష పాకం కనిపిస్తుంది. కమ్మని భావాలను ఎంతో కమ్మగా చెప్పారు. అలంకారాలను కూడా చక్కగా ఉపయోగించుకున్నారు. మచ్చుకు రెండు పద్యాలను గుర్తుచేస్తున్నాను.... రాముడు రాతిని అహల్యగా చేసిన సందర్భం,

"ఖ్యాతిని గాంచితి వింకను,
రాతిని నాతిగను చేసి రమణి అహల్యన్
ఆ తీరున క్షమియించియు
నీ తీరున మ్రొక్కినావు నెమ్మది రామా "...

రాముడు గొప్పవాడైనా ఎంత వినయ గుణ సంపన్నుడో మనం గమనించాలని కవయిత్రి కోరిక. మనం కూడా అలా జీవితంలో ఆచరించాలి.

"అటవీ యాత్రను కలసితి
వట రక్కసి తాటకిన్ అహల్యను సీతన్
కటు శరమున్, క్షమ, ప్రేమల
తృటిలో ఆ స్త్రీల గెలిచితివి కద రామా"...

ఇలా పద్యాలు పేర్కొంటూ పాఠకుల విలువైన కాలాన్ని కాజేయ దలచుకోలేదు. సూర్యకుమారి గారు మా "సాహితీ మిత్రులు" సంస్థ "కార్యవర్గ సభ్యులు" అయినందుకు సంతోషిస్తూ, వారికి శుభ అభినందనలు తెలుపుతున్నాను...

డా॥ రావి రంగారావు
వ్యవస్థాపక అధ్యక్షుడు - సాహితీమిత్రులు

ఆశీరభినందన

- ఎమ్. ఎస్. శాస్త్రి

"రామో విగ్రహవాన్ ధర్మః
సాధుస్సత్య పరాక్రమః
రాజా సర్వస్య లోకస్య
దేవానాం మఘ వాదివ"

సృష్టిలో ఎన్ని సద్గుణాలు కన్పిస్తాయో, అవి అన్నీ రాశీ భూతమై, దశరథరామునిగా అవతరించాయి! శ్రీరామునిలో నిబిడీ కృతమైన సద్గుణ సంపత్తిని సత్పురుషులు, రామ భక్తులే కాక, మారీచుని వంటి ఆయన శత్రువుకూడా ప్రశంసించాడంటే, ఆయన భారతీయులకు ఎంతటి ఆరాధ్యుడో వేరుగా చెప్ప పనిలేదు.

"రాముని వంటి పాత్ర, ఏ దేశ సాహిత్యంలోనైనా, ఎక్కడైనా, కాన వస్తుందేమో కాని, సీతమ్మ తల్లి వంటి పాత్ర కానరాదు". అన్నారు స్వామి వివేకానంద.

సీతారాముల అన్యోన్య ప్రేమానురాగాలు, ధర్మనిబద్ధత, ధర్మాచరణము, శాశ్వతంగా, తరతరాల భారతీయులకే కాక, యావత్ప్రపంచానికీ, ఆదర్శప్రాయమైనాయి. వాల్మీకి మహర్షి నారద మహర్షి అనుగ్రహంతో, బ్రహ్మదేవుని వరబలంతోద్రష్టయై రామాయణాన్ని రచించి, "ఆశ్చర్య మిద మాఖ్యానాం మునినా సంప్రకీర్తితమ్, పరం కవీనా మాధారం"....అన్నారు. అందుచేతనే, రామాయణాన్ని ఎందరో మహానుభావులు ఎన్నెన్నో భాషలలో పద్యాలుగా, గద్యాలుగా నాటకాలుగా, హరికథలుగా, బుఱ్ఱకథలుగా వివిధ ప్రక్రియలలో రచించి ధన్యులైనారు. ఒక్కసారి రామాయణ సుధారసం రుచి చూచిన వారు, తిరిగి తమదైన శైలిలో రామకథను రచించక ఊరుకొనరు.

శ్రీమతి వారణాసి సూర్యకుమారి గారు ధన్యజీవి. వాగీశ్వరి కృపకు పాత్రులై ఇప్పటికే "రామ కథా సుధ", "సూరీ శతకం", కృష్ణభక్తితో నిండారే "శ్రీవేణునాదం" మొదలైన రచనలు చేసి, పండిత పామరుల మెప్పు పొందినారు. మన కందించిన "శ్రీరామ శతకం",125 కందపద్యాలతో శ్రీరామ వైభవాన్ని చాటి చెప్పటమే కాదు, శ్రీరామ భక్తి, సూర్యకుమారిలో ఎంత లోతుగా వ్రేళ్ళూనిందో తెల్పుతుంది.దీనిలో పితృభక్తి, గురుభక్తి, సోదరప్రేమ, భార్యాభర్తల అనుబంధం, స్నేహధర్మం, రాజధర్మం, శరణాగత వాత్సల్యం, ధర్మకర్మాచరణం, అధర్మ నిర్మూలన, మొదలైన రామాయణంలోని ఏఒక్క విషయాన్నీ వదలక, రామగుణ కీర్తనం చేస్తూ, కొనసాగించారు, కందాల మాలలో ఆణిముత్యాల వంటి 26,27,34,38 పద్యాలు మనసుల్లో హత్తుకుపోతున్నాయి. ఇలాటివి ఇంకెన్నో, మరెన్నో కన్పిస్తున్నాయి. ఈ కవయిత్రి భవిష్యత్తులో మరిన్ని భక్తి రచనలు చేసి, పాఠకలోకానికి, అందిస్తారని ఆశిస్తున్నాను. వీరికి, వీరి కుటుంబ సభ్యులకు ఆ శ్రీరామచంద్రుడు, ఆయురారోగ్య, ఐశ్వర్యాల నిచ్చి బ్రోచు గాత! అని ప్రార్థిస్తున్నాను.

"శుభం భూయాత్!"

ములుకుట్ల సూర్యనారాయణ శాస్త్రి

(ము. సూ. శాస్త్రి)

శ్రీరామ పాదారవింద సేవకుడు

గీతానివాస్, పరాసుపేట
మచిలీపట్నం

మానసవీణ

"నీ చరితము కల్పతరువు
నీ చరణము లే శరణము ! నీ నామంబే
బ్రోచెడు ఔషధ" మనగను
తోచును ! మానసము నెల్ల దోచుచు రామా ॥

శ్రీరామ నామము రమ్యమైనది. దివ్యమైనది. శ్రీరామనామ మహిమ అనుభవైక వేద్యము. 'రామాయణము' ఎన్నో సార్లు, ఎంతోమంది వ్రాసి తరించారు. అందరూ తమదైన శైలిలో, శక్తి కొలదీ, భక్తి కొలదీ... రచించడం జరిగింది. భగవంతుని సేవించి, పూజించుటలో ఎవరికి ఇష్టమైన పద్ధతిలో వారు తృప్తిపొందగలరు. ఆ దైవకృప వలన ఫలితం కూడా లభిస్తుంది.

వాల్మీకి 24,000 శ్లోకాలతో 'రామాయణం' వ్రాసి ధన్యుడై శ్రీరామచంద్రుని కృపకు పాత్రుడైనాడు.

శ్లో॥ ఆదౌ రామ తపోవనాది గమనం హృత్వామృగీ కాంచనం
వైదేహీ హరణం జటాయు మరణం సుగ్రీవ సంభాషణం
వాలీ నిగ్రహణం సముద్ర తరణం లంకాపురీ దాహనం
పశ్చాద్రావణ కుంభకర్ణ హననం యేతద్ధి రామాయణం

పై శ్లోకంలో సంక్షిప్తంగా మొత్తం 'రామాయణం' చెప్పబడింది. అలాగే అనేక విధములుగా శ్రీరాముని చరితమును మనకు వచ్చిన, నచ్చిన రీతిలో చెప్పుకుంటున్నాము. ఆనందం పొందుతున్నాము.

నేనూ అటువంటి ప్రయత్నంగా 'శ్రీరామకథాసుధ' పద్య రచనతో ప్రయత్నించాను. ఇంకా తనివి తీరక 'రామాయణ గాథ ననుసరించి శ్రీరాముడు మనకు ఆదర్శప్రాయుడైన విధానము నాకు చేతనైన పద్ధతిలో చెప్పాలనిపించి ఈ చిరు యత్నం చేశాను.

రామ చరితమును మరొక్కసారి మననం చేసుకుంటున్న ఈ 'కంద' పద్యాలలో నా ఉద్దేశ్యం అందరికీ అవగతం కాగలదని ఆశిస్తున్నాను. నిజానికి ఈ సలహా మా అబ్బాయి చి॥ వి.చక్రపాణిదే!

రెండు సంవత్సరాల క్రితం అమెరికా వెళ్ళినప్పుడు మా చిన్నబ్బాయి చి॥ వి. చక్రపాణి అమూల్యమైన సలహాల నిస్తూ, చాలాచాలా ప్రోత్సహించి వ్రాయించాడు. అకస్మాత్తుగా పోయిన మా పెద్దమ్మాయి (డా॥ వి.వి. శోభ)ని తల్చుకుని కుములుతున్న నా బాధాతప్త హృదయానికి ఉపశమనం కలిగేలా రచనావ్యాసంగానికి తిరిగి దృష్టి మళ్ళించి నన్ను మళ్ళీ మామూలు మనిషిగా చేయాలని చాలా తాపత్రయపడ్డారు. ఆ దంపతులకు చి॥లు నా మనుమలు వంశీ, వరుణ్‌లకు నా ఆశీస్సులు.

తెలుగు భాషను, మన సంప్రదాయాలను ప్రవాసాంధ్రులు అమెరికాలో ఎంతో కృషి చేస్తూ నిలబెట్టుకుంటున్నారు. మా అబ్బాయి చక్రపాణి మరికొందరు స్నేహితులు భారత, భాగవత, రామాయణములు చక్కగా అవగాహన కలిగిస్తూ ఆసక్తి గల పిన్నలకూ పెద్దలకు (భారతీయేతరులకు కూడా) క్లాసులు తీసుకుని బోధిస్తున్నారు. కథలుగానే కాకుండా ఆయా పాత్రల వైశిష్ట్యం గురించి చర్చిస్తూంటే అందరూ చాలా ఉత్సాహంగా వినడం నేను ఒక ఆదివారం 'రైట్ యూనివర్సిటీ'కి వెళ్ళి చూడగల్గాను. పిల్లలతో నాటకాలు కూడా వేయించడం మొదలుపెట్టగానే రాముడు నేను అని, ఆంజనేయుడిని, సీతను అంటూ ముందుకువస్తున్న పిల్లల్ని చూస్తే ముచ్చట వేయక మానదు. అవన్నీ చూసి అందరికీ ఆదర్శమూర్తి శ్రీ రామచంద్రమూర్తి అని నాకు తోచిన పద్ధతిలో చెప్పాలనిపించడంతో ఈ పుస్తకం రూపొందింది.

శ్రీరామ శతకం మొదలు పెట్టి అక్కడ ఉండగానే పూర్తి చేసి "ఒహాయోడేటన్" లో దేవాలయంలో శ్రీరాముని పాదపద్మముల వద్ద సమర్పించి తెచ్చుకున్నాను. ఇప్పటికి ముద్రించడం జరిగింది.

అందరికీ తెలిసిన విషయాన్నే మళ్ళీమళ్ళీ చెప్పబూనడం దుస్సాహసమే ఔతుంది. ఆ చెప్పడంలో వైవిధ్యము చూపించగలుగుట సాధ్యమని తలంచి వ్రాశాను. సహృదయంతో చదువరులు స్వీకరించగలరని ఆశిస్తున్నాను.

నా రచనలను ప్రోత్సహిస్తూ 'సాహితీమిత్రులు' సంస్థ ద్వారా వెలువడుటకు సహకరిస్తున్న 'సాహితీమిత్రులు' అధ్యక్షులు డా॥ రావి రంగారావు గార్కి నా కృతజ్ఞతలు. ముందుమాట వ్రాసి యిచ్చినందులకు వారికి ధన్యవాదములు.

వాల్మీకి రామాయణము అందరూ చదువ లేరు. పిల్లలకు సహితం అర్థమయ్యే రీతిలో సులభశైలిలో వాల్మీకి రామాయణము వచనరూపములో వ్రాసి అందరికీ అందుబాటులో ఉండేలా కృషి చేసిన శ్రీ ఎమ్. ఎస్. శాస్త్రిగారు చాలాచాలా అభినందనీయులు. శ్రీరామ భక్తిపరులు. నిరాడంబరులు సహృదయులు ఐన శాస్త్రిగారు నేను అడిగిన వెంటనే మంచి మనసుతో మంచిమాటలు వ్రాసి ఇచ్చినందులకు వారికి నా కృతజ్ఞతాభివందనములు.

'శ్రీ వేణునాదము' ద్విపద కావ్యము మా పెద్దబ్బాయి చి॥ వి. పినాకపాణి సలహాలిస్తూ ముఖచిత్రం కూడా వేసి యిచ్చి ప్రోత్సహించగా; 'ఆదర్శరామా' మా చిన్నబ్బాయి చి॥ వి. చక్రపాణి పూర్తి చేయించాడు. నా రచనా వ్యాసంగానికి మా కుటుంబ సభ్యులు అందరి సహకారం లభిస్తున్నందువల్లే నేను పురోగమించ గల్గుతున్నాను. చదివినవారు కూడా అభినందిస్తూండడం నా అదృష్టంగా భావిస్తూ, ఈ పుస్తకమును అతి సుందరముగా తీర్చిదిద్ది ముద్రించిన ఎమ్. ఎస్. ఆర్. గ్రాఫిక్స్ వారికి నా అభినందనలు తెలియజేస్తూ, ఎప్పటిలాగే ఈ పుస్తకమును కూడా ఆదరించగలరని ఆశిస్తూ ...

- వారణాసి సూర్యకుమారి



జై గణేశ్



1. తలచి నిను పనులు జేయగ
కలనైనను విఘ్న మింక కనము గణేశా ।
విలువైన రచన వెలువడు
కలమును పట్టించినావు కరుణ గణేశా ॥

2. శుభకర ! జయప్రదంబుగ
విభవము నీ రచన కిమ్ము విఘ్నేశ్వర !నీ
అభయమ్ము నొంద గనుమా
అభిలాషలు తీరుచుండు నయ్య గణేశా ॥

సరస్వతీ నమస్తుభ్యం

1. పిలిచిన పలుకుచు నాచే
పలికించును వాణి నాదు భాగ్యవశమ్మున్
తలచిన తోడనె పదములు
తొలికంటెను రమ్యముగను దోచును మదిలో ॥

2. మానస సరోవరమ్మున
కానగ నీలోత్పలములు ఘనముగ తోచన్
బూనితి హారము వేయగ
ఆ నలువకు రాణి వాణి నర్చించుటకున్ ॥

శ్రీరామ - జయరామ



ఏ రీతి లోటు కలుగక
తీరుగ నీదు శతకమ్ము తీరిచి దిద్దన్
ఆ రమయు వాణి దయ గన
నోరారగ చదువ వ్రాయ నోచితి రామా ॥

శ్రీరామ కోటి నామము
నోరార భజించి వ్రాయ నోచగ నిమ్మా ।
శారీరక శక్తియు, మన
సారగ పూరించు భక్తి శ్రద్ధలు రామా ॥

సీ॥ రామ కోటిని నేను వ్రాయుచుండ మనసు
అలల నలజడిని జలధి యగును
నామజపమను వానను తడియగ గోర
నీలిమేఘము లేని నింగియగును,
పూజలు సేయంగ బూనిన భక్తితో
పులకించి కంపించు పుడమి యగును
శ్రీరాము చిత్రమ్ము చిత్తమ్ము చిత్రించు
యత్నంబు చెరపు మారుతమెయగును

తే. గీ. దర్శనముగాక నుల్లము తల్లడిల్లి
అనలమై దహించుచునుండ అబల నైతి
పంచప్రాణాలతో దైవ భక్తి తోడ
గొలుతు! కరుణను విను మా మొరలను రామ ॥



సీ. కోకిల వోలెను కోరి గానము జేయ
గళమందు మధురిమ కలదె నాకు?
హంసయై పాలునీరను మంచి చెడులను
గమనించు ఘనయుక్తి కలదెనాకు?
భక్తితో రామునిపై పద్యములు వ్రాయ
కలమందు శక్తియు కలదె నాకు?
ఆమనిలో మయూరమువోలె నృత్యము
చేయుటయును నాకు చేతకాదె !

ఆ.వె. కలదు నాకు నమ్మకము దైవ మందున
కలదు నాకు నమ్మకమ్ము కృషిని
అభయ మిచ్చి రాము డండగ నిలిచిన
సాధనమున పనులు సాధ్యమందు

తే. గీ. పంచభూతముల్ సాక్షిగా ప్రభువు నామ
జపము సలుప పరీక్షలు చాలు నింక
జాగుసేయక రఘువర వేగ రమ్ము
కావగా మమ్ము కరుణను గనుచు రామ ॥

సీ. పద్యరచన గొప్పవిద్య యనెడు భ్రమ
ఛందస్సు అన్నచో చాల భయము
వచన రచన సులభమనియిం కొక భ్రమ
వాక్యనిర్మాణము వరుస భయము
హైకూలు, నానీలు, ఆ మినీ కవితలు
అంత్యాను ప్రాసలు అసలు భయము
అన్నింటి మించి నా ఆరాధ్య దైవము
'శ్రీరామ' కోటి పూరించు భయము

తే.గీ రామనామము నరకోటి వ్రాసి పూర్తి
జేయ జాలనంచు భయము! స్థిరము కాని
ఆయు రారోగ్యములగూర్చి అసలు భయము !
భయము లన్ని పోవగనిమ్ము భయము! రామ ॥

అంకితం



1. శ్రీరామ ! నీదు నానతి
శ్రీరామచరితము వ్రాయ సిద్ధము కాగా
ఆరాధ్యదైవ మా యిక
ధారాళము నిమ్ము పద్యధారను రామా ॥

2. రామా ! రఘుకుల సోమా ।
శ్యామలగాత్రా! స్మరింతు సర్వేశ సదా
నా మానసం బెపుడు నీ
కోమల పద కమల సేవ కోరును రామా ॥

3. జయజయ! జానకి రామా !
భయహర! భవహర! రఘువర ప్రభువర! దేవా ।
నయనా నంద కరమ్ముగ
దయజేయగదే ! శరణము ! దశరథ రామా ॥

4. భక్తియు శ్రద్ధయు, నిష్ఠయు
ముక్తికి త్రోవయని తెలిసి మోహనరూపా ।
రక్తిని విడచి నిను గొలువ
శక్తి నొసగుము నినునమ్ము జనులకు రామా ॥

5. కలనైన మెలకువైనను
తలచుదు నిన్నే దశరథ తనయా ! కనవే
ఇలవేల్పుగ నమ్ముకొనుచు
కొలుతును ఈ రచన నందుకొనుమా రామా ॥

ఆదర్శ రామా!



1. మాయామానుష విగ్రహా !
మాయా మోహిత జగమ్ము మాయన్ మునుగన్
మాయా వినోద మింకను
జేయకు మా ధ్యేయ మెరుగ జేయుము ! రామా ॥

2. నీ దివ్య కథను చదివిన
ఆది వ్యాధులను బాయు నందురు విబుధుల్
మోదము నొందును విశ్వము
నీ దయకును పాత్రమౌను నిజముగ రామా ॥

3. జననీ జనకులు సతతము
ఎనలేని ముదమును పొందనింపగు రీతిన్
కనిపించి బాల్య చేష్టల
మనసులు దోచితివి నాడు మహిలో రామా ॥

4. నింగిని చక్కని మేఘము
భంగిన్ దేహమ్ము నీల మణికాంతులు పొ
రంగన్ నినుగని మనసు
ప్పొంగును నినుగన్న వారి పుణ్యము రామా ॥

5. సోదర ప్రేమను పంచుచు
ఆదర్శ ప్రాయమైన అగ్రజు డగుచున్
సాదరము నుడువ ననుజుల్
వేదము వలె వినుచు నుంద్రు వినయము రామా ॥



6. అన్నగ నెట్లుండవలెను?
అన్న విషయ మెరుక జేసి అర్థము తెలుపన్
మిన్నగ చూపితి వంతట
చిన్న తనమునండి కూడ శ్రీ రఘురామా ॥

7. గురువుల కడ వినయమ్మున
నరయగ విద్యలు సకలము నరుదగు రీతిన్
శరసంధాన ప్రవీణత
గురు శిష్యుల కర్థము నిల గూర్చితి రామా ॥

8. విశ్వామిత్రుని వెంటను
విశ్వాసమ్మున వెడలితివి విధేయుడవై
విశ్వమునను గురు భక్తిని
శాశ్వతముగ నిలిపినావు చక్కగ రామా ॥

9. జటధారి కౌశికునితో
అటవికి జని కటిక నేల హాయిగ నిద్రిం
చుట విద్యార్థి సుఖము విడు
చుట మంచిది యనగ చేసి చూపితి రామా ॥

10. తాపసి యాగము రక్షణ
ఏ పగిదిని చేసినావు ఎన్నగ తరమా ।
ఓపిక నసురుల జంపియు
చూపితివట యొజ్జలకును శూరత రామా ॥

11. నేరిచి విద్యలు కొల్లగ
నేరుపు చూపించినావు నిపుణుడ వగుటన్
నేరము చేసిన వారిని
నేరుగ శిక్షించి చూప నిజముగ రామా ॥



12. ఖ్యాతిని గాంచితి వింకను
రాతిని నాతిగను జేసి రమణి అహల్యన్
ఆ తీరున క్షమియించియు
నీ తీర్పుగ మ్రొక్కినావు నెమ్మది రామా ॥

13. సీతా కళ్యాణమ్మున
నీ తీరును కన్న వారె నిజముగ ధన్యుల్
సీతా రాములె జగతికి
మాతా పితరులు ! సురక్ష మా కిల రామా ॥

14. శివధనువు నెక్కు పెట్టియు
అవనిజ కేలందుకొంటి వతి ధీరుడవై
వివరించి విష్ణు మాయను
సవరించితి పరశురాము శాంతిగ రామా ॥

15. సహనము శాంతము ప్రజలకు
సహజమ్ముగ సహకరించు సాధనములుగా
మహి నవరోధము లడ్డుట
బహు నేర్పుగ జూపినావు బహుధా రామా ॥

16. మంచికిని మారుపేరుగ
నెంచిన, సుగుణాల వాలు నెంచిన, వీరున్
ఎంచిన, మంచి సుతుని, పతి
నెంచిన నీవే కదయ్య యెందును రామా ॥



17. మాతా పితరుల గురువుల
ఖ్యాతిని పెంచగల వారు ఘనులని చాటన్
నేతగ వెలసిన విశ్వవి
ధాతవు మమ్మేలు వరప్రదాతవు రామా ॥

18. రామాయణం బనగ శ్రీ
రాముని త్రోవయన జనులు లక్ష్యము తోడన్
నీ మార్గగాములగుచో
బాముల నవలీల బాయు భాగ్యమె రామా ॥

19. అటవీ యాత్రను కలిసితి
వటరక్కసి తాటకిన్ అహల్యను సీతన్
కటుశరమున్, క్షమ, ప్రేమల
తృటిలో నా స్త్రీల గెలిచితివి కద రామా ॥

20. తామసిని సంహరించియు
కామిని నిక సంస్కరించి కడు సాత్వికన్
ప్రేమగ పరిగ్రహించగ
ఆ ముఫ్ఫురు గుణ ఫలమ్ము లందిరి రామా ॥



21. బాటయు, భార్యయు, బాణము
మాటయు నొక్కటిగ నుండు మాధవ ! నీవే
ధాటిగ చెప్పియు చేసియు
సూటిగ ధర్మాచరణను చూపితి రామా ॥

22. జానకిరామా ! జగతిని
మానవుల ప్రగతిని కోరు మార్గము జూపన్
మానవతా దృక్పథము, ని
దానము నేర్పితివి మాకు దయతో రామా ॥

23. తల్లికిని సవతి తల్లికి
కొల్లగ ప్రేమామృతమును కోరియు పంచన్
ఎల్లర సమ భావమ్మున
చల్లగ చూడగ తెలిసెను జనులకు రామా ॥

24. చనుటయు కానకు సతితో
అనుజుడు లక్ష్మణుని తోడ నాదర్శ మగున్
వన మంప గోరు కైకకు
జనకుని సూనృతవ్రతమ్ము సాక్షిగ రామా ॥

25. తనతండ్రి మాట నిలుపుట
తనయుని కర్తవ్య మంచు ధరణిని తెలిసెన్
వనముల సీతా లక్ష్మణు
లును నీ వెనుకను నడువగ రూఢిగ రామా ॥



26. ఆడిన మాటను తప్పుట
పాడియె కాదంచు రాజ్య మకుటము నట్లే
వీడియు వెడలితి వయ్యా !
వేడుకొనెడువారి మాట వినకన రామా ॥

27. సత్యము, ధర్మము, మాత్రమె
నిత్యము నిలుచునని చూపి నేర్పితి వయ్యా
కృత్యములందున లక్ష్యము
అత్యవసర మంచు నీవు అంటివి రామా ॥

28. ఆశించ లేదు రాజ్యము
ఆశించకె సౌఖ్యములను అడవికి జనియున్
ఆశించుట తగ దంచును
ఆశించకె తృప్తి కలుగు నంటివి రామా ॥

29. భరతునకు రాజ్య మొసగుట
గురుతర బాధ్యత నెరిగిన గురుతుగ నిలుచున్
ధర నాదర్శ పురుషుడవు
తరమా నిన్ననుసరింప తారక రామా ॥

30. భరతునకు పాదుక లిడుట
అరయగ సోదరుని పట్ల నభిమానంబే
పరమార్ధ మగును కానల
తరలుట నసురులను దునుమ తలచియె రామా ॥



31. దానవ సంహారముతో
మానవ రక్షణను జేసి మంచియు చెడులన్
కానగ జేసితి జనులకు
మానవతా మూర్తి నీవు మహిలో రామా ॥

32. వనవాసము చేయునపుడు
మునులను కాపాడి వారి ముప్పులు గడపన్
నిను నమ్మినచో న్యాయము
కనబడు తీరు తెలిపితివి ఘనముగ రామా ॥

33. నమ్మిన వారికి నుపకా
రమ్మును చేయవలెనంచు రమ్యత తెలిపెన్
నెమ్మది నమ్మక ముండిన
వమ్మది కాబోదు సుమ్మ వరమగు రామా ॥

34. కోరికతో శూర్పణఖయు
వారిజనేత్రిగను వచ్చి వగలను చూపన్
మారుడ వనుచును మాటలు
మీరగ తగదన్న నీవ మేటివి రామా ॥

35. ఏ కాలం బైనను తా
నేకాకియునైన నింక నింతీ పురుషుల్
ఏకోన్ముఖ వ్రతులగుటను
లోకారాధ్యా ! గ్రహించె లోకము రామా ॥



36. కొమ్మా ! సౌమిత్రి కడకు
పొమ్మా! యంచు గరపితివి బుద్ధుల్ ! పొలతిన్
లెమ్మా ! యని ముక్కు చెవులు
నమ్మో ముంజెక్క జేసి తయ్యా రామా ॥

37. అచ్చెరు వందుచు ప్రియసతి
ముచ్చట బంగారు జింక ముద్దుగ గోరన్
అచ్చపు మృగ మది కాదన
వచ్చును గానీ యనంగ వైతివె రామా ॥

38. సతి కోర్కెను తీర్చుటయును
పతివిధియను సత్యమెరుక పరిచితి జగతిన్
అతివయు ముదమున మగనికి
మితిలేని మమతను పంచి మెచ్చును రామా ॥

39. అడవిని యడుగిడి తడబడి
అడుగక నడుగక తన సతి అడిగిన కోర్కెన్
వడివడి తీర్చగ తరలగ
ముడి విడివడి తేలెనంత ముప్పును రామా ॥

40. అతివేగమ్ముగ జనుచును
అతివకు తోడుగ వనమున అనుజుని యుంచన్
సతి రక్షణ బాధ్యతయును
పతిధర్మమని తెలిపితివి బాగుగ రామా ॥



41. మృగమై మారీచు డరువ
పగవాడని తలచకుండ పరమ పదమ్మున్
తగురీతి నొసగ దనుజుడు
వగలేకను సంతసించె వరమై రామా ॥

42. అపురూపమైన విధమున
కృపజూపుదు నీవు వారి కీర్తియు పెరుగున్
నెప మెంచి పరీ క్షించుచు
ఉపకారము చేయుచుందువు గదా రామా ॥

43. కూలుచు రాముని శరమున
నేలను వాలియు నసురుడు నింగిని తాకన్
హా ! లక్ష్మణా యని అరువ
పో ! లక్ష్మణ యనుచు సీత పోరెను రామా ॥

44. అవ్వని నవ్వనితామణి
జవ్వని నొంటరిని అవనిజం గొనిపోవన్
రివ్వున మాయలు పన్నుచు
దవ్వునకుం జనియె క్రూరదనుజుడు రామా ॥

45. రావణు దంతట కుటిలత
నా వేళను జేయ జనకజాపహరణమున్
నీవు విరహ వేదనతో
తావియె లేని సుమమయ్యె ధరణిని రామా ॥



46. సతి నెడ బాసిన మనుగడ
పతికిన్ దుర్భరమ టంచు పలురీతులుగా
ప్రతియొక్కరు మితి లేకను
వెతనొంది రపుడు వగచుచు విధికిన్ రామా ॥

47. ఖగ వాహన నీ వైతివి
తగురీతులుగను దశావతారము లెత్తన్
మృగయావినోద మాయెను
అగచాట్లకు సూత్రధారి అగునా రామా ॥

48. రావణ సంహారమునకు
ఆ విధి ప్రేరణ జరిగెను ఆ విధముగనే
నీ వైదేహీ అపహర
ణే విరహాగ్నిని రగిల్చె నీలో రామా ॥

49. ఒకరి కొక రగును ప్రాణము
ఒకరి కొకరు తోడునీడ ఊపిరి యనగా
ఒకరై దంపతు లుండిరి
ఒకటే మాటయును బాట నుండిరి రామా ॥

50. ఆదర్శ దంపతు లనగ
మోదము, ఖేదము, వినోదమును పంచుకొనున్
సాదర భావమున అనుచు
సోదాహరణ వివరణను చూపితి రామా ॥



51. వలచిన యర్ధాంగి దలచి
విలపించుచు విపిన మందు వెదుకుచు నుండన్
విలవిల లాడు జటాయువు
వలవల లాడి వినిపించె వార్తను రామా ॥

52. జానకితో వినువీధిని
దానవుడా రావణుండు దక్షిణ దిశగా
కానగ తెలిపె జటాయువు
దీనముగను చివరి శ్వాస తీయుచు రామా ॥

53. ఇడుముల వేళల దైవమె
విడువకను సహాయపడును వింతగు విధమున్
చెడును జయించగ ధైర్యము
నిడుచుండును వెన్ను తట్టి నిజముగ రామా ॥

54. గుండియ బరువుగ నున్నను
కొండంతగ ధైర్య మంది కూరిమి జరిపెన్
అండజమున కంత్యక్రియలు
పండెను పక్షీంద్రు పుణ్య ఫలమును రామా ॥

55. పశుపక్ష్యాదుల పట్లను
దశరథ రామయ్య భూత దయ వలయు ననెన్
విశదంబయ్యేను నాడే
వశమై భక్తుల కొసంగు వరమును రామా ॥



56. కొండల కోనల తిరుగుచు
మెండుగ సోదరు లలసిన మేనుల నుండన్
పండు ముసలి భక్త శబరి
నిండుగ సేవన్ తరించె నిజముగ రామా ॥

57. ఫలముల నెంగిలి వొసగిన
ఫలితము నీయంగ నామె భక్తియె కతమో ।
అలనాడు గుహుని, శబరిని
కులమత మంతరము జూడ కుంటివి రామా ॥

58. మతమన్న నైకమత్యమె
సతతము గుణమె కుల మౌను సకల జనులకున్
వితరణ, సహనము, సూనృత
వ్రతమును వ్యక్తిత్వమంటి వయ్యా రామా ॥

59. సీతా వియోగ భారము
సీతాపతి చింతనొంది చెంతకు రాగా
సీతాన్వేషణకు శబరి
ఊతము రవిసుతుని కోర నుడివెను రామా ॥

60. వియ్యము నందగ కోరిన
నెయ్యము కోరినను కూడ నేర్పరి యగుచున్
కయ్యము పెట్టని వ్యక్తియె
అయ్యవసర మధ్యవర్తి యనగను రామా ॥



61. ప్రతిభావంతుడు మారుతి
అతిభక్తియు శక్తి యుతుడు అనిలాత్మజుడున్
సతతమ్ము స్వామి సేవ ని
రతుడై సాధించెను పని రయముగ రామా ॥

62. హనుమత్సమేతుడై జని
ఇనసుతు సుగ్రీవు మైత్రి నిరువురు నొకటై
ఘనముగ బాసలు చేసిరి
అనలుని సాక్షి సహకార మందగ రామా ॥

63. ఒండొరు లిడుముల నుండగ
నిండుగ నండగ నిలబడు నిర్ణయ మగుటన్
కొండంత ధైర్యము కలిగి
పండుగ జేసె కపిరాజు బాగుగ రామా ॥

64. వాలి చెఱ బట్ట సోదరు
నాలిని తప్పునకు శిక్ష యనుచు శరమునన్
వాలిని గూల్చియు నిన సుతు
నేలిక జేసియును బాస నిలిపితి రామా ॥

65. సరియైన సమయమందున
సరియగు మిత్రుడు దొరికిన జయమౌ నంచున్
పరిపరి విధమ్ముల నెరుక
పరచితి వాదర్శమూర్తి వగుటను రామా ॥



66. సత్యము వ్రతముగ బూనుట
నిత్యము ధర్మాచరణము నిలుపుట విధిగా
అత్యావశ్యక మనియెడు
సత్యం బెరుగంగ జేసె సర్వుల రామా ॥

67. నీ చరితము విను వారలు
సూచన లందుచును పొందు శుభపరిణామాల్
నీచ స్వభావము విడచి
యోచనతో మంచి వనుల నొప్పును రామా ॥

68. ఇచ్చిన మాటను నిలుపుట
మచ్చుకు నైన మదిలోన మరువవు కలలో
కచ్చితముగ సుగ్రీవుని
హెచ్చరికను చేసినావు యింపుగ రామా ॥

69. విపినమ్ము యధేచ్ఛ తిరుగు
కపివరులెల్లరును నీదు కనుసన్నలలో
చపలురు కాక చరించుచు
తపనను యత్నించినారు ధన్యులు రామా ॥

70. కొండా కోనలు గుహలును
ఎండా వానన వెతుక నేగిరి సీతన్
మెండైన భక్తి శ్రద్ధలు
నిండారగ కపుల దండు నీ దయ రామా ॥



71. రేపటి పని నీ నాడే
ఊపున చేసిన ఫలించు నుత్తమ రీతిన్
ఆ పద్ధతి నేర్చి జనులు
ఆపదలను ధైర్య మొందు నంటివి రామా ॥

72. అనుచరులైన కపులతో
అనుకూలుర ననుసరించ హర్షమ్ముగ నా
హనుమయు దక్షిణ దిశగా
జనకజ నాతృతగ వెతుక సాగిరి రామా ॥

73. ధ్యేయము సీతాన్వేషణ
ఆయమ్మకు నానవాలు అంగుళి నొసగన్
వాయుసుతు నెంచగ తెలిసె
శ్రేయస్సును దూరదృష్టి చిత్తము రామా ॥

74. పని జరుగ నాయకు డెపుడు
ఘననైపుణ్యమును శక్తి కలిగిన వారిన్
అనువుగ నెన్నుటె తగునని
జనులకు తెలిపితివి నీవు చక్కగ రామా ॥

75. జలనిధి కావల జానకి
అల లంకాపురము నందు నసురుల నడుమన్
విలపించుచుండగ హనుమ
కలవరమున శోక వనిని కన్గొనె రామా ॥



76. ఆదేశ మనుసరించియు
ఆ దేశమునకు నేగి అనిల సుతుండున్
వైదేహి శిరోమణి గొని
నీ దూతగ ధన్యుడయ్యె నిజముగ రామా ॥

77. కార్యార్థులైన వారును
ధైర్యము సహనమ్ము దీక్ష తమ మార్గముగా
శౌర్యము నీతినిజాయితి
కార్య సఫలత నట జూప గలుగును రామా ॥

78. కపిరాజుకు రాజ్య రమను
కపిపతి తార నట జేర్చె గౌరవ మొప్పన్
నెప మెంచక కర్తవ్యము
కపి వంతును గుర్తు జేసె కరకుగ రామా ॥

79. తన మాట నిలుపు కొనుటయె
తన ధర్మంబని తెలుపగ దలచిన తోడన్
ఇనసుతుని హెచ్చరించుట
ఘనతర బాధ్యతకు గుర్తు కాదగు రామా ॥

80. క్రమశిక్షణతో కపులకు
సమయము విలువను తెలుపుచు సఖ్యత తోడన్
సమరము జేయు సమర్థుల
సమకూర్చగ విదితమయ్యె సాధన రామా ॥



81. రణ ధీరులైన వానర
గణమును పోరుకు సుముఖులు కమ్మని పిలువన్
రణగొణ రవమ్ము జేరిరి
క్షణమైనను జాగు జేయక కపులు రామా ॥

82. మితిలేని భక్తి తోడను
అతి రయముగను పయనించి అంబుధి నరయన్
మతిపోయె వారి కప్పుడు
అతి వింతగు భీతి చెంది రందరు రామా ॥

83. జలధిని దాటుట యెట్లని
తలబోయుచు కపుల నంత తలలను వాల్చన్
అల సామదాన భేదము
అలకను దండన నుదధిని అడిగితి రామా ॥

84. కార్యము సఫలంబగుటకు
శౌర్యము సాహసము దీక్ష సమయస్ఫూర్తిన్
కార్యాచరణ సులభమని
ధైర్యమ్మును గఱపి నావు దైవమ రామా ॥

85. జోరుగ నారంభించిరి
శ్రీరామ యనుచును రాలు శ్రీఘ్రము వేయన్
వారధి కట్టగ నీలుడు
ఏ రాయిని వేయ తేలె ఎటులో రామా ! ॥



86. కట్టిరి సేతువు కపులును
పట్టుదలయు శ్రద్ధతోడ బాగుగ నపుడున్
తట్టుకొనలేక నఱచిరి
గట్టిగ సంతోష పడుచు గలగల రామా ॥

87. ఏ పని నెవ్వరు చేసిన
ఆపక నగునో గ్రహించి ఆ పని నేర్పున్
ఓపికగా చేయించుటె
ఆపద్ధర్మము ప్రభువుకు నంటివి రామా ॥

88. చిరు ప్రాణియైన ఉడుతను
చిరకాలము నుండు పనికి సిద్ధము కాగా
దరహాసమ్మున తాకగ
కరమున గొప్ప వరమయ్యె కరముగ రామా ॥

89. వేసిరి లంకకు మార్గము
చేసిరి శ్రీరామ భక్తి చింతనతోడన్
దోసము లెంచక మెచ్చుచు
చూసితి వారి ననురాగ చూడ్కుల రామా ॥

90. ఓరిమి బూనిన పనులును
కోరిక మేఱ నెఱవేరు గొప్పగ నంచున్
వారిధి దాటియు చాటితి
వే రఘునందన నినుగన వేడుకె రామా ॥



91. కువలయమున లక్ష్యమునకు
అవరోధము లెన్నియున్న అవలీలగ నీ
భవసాగర మీద నెటులో
వివరంబుగ జనుల కయ్యె విశదము రామా ॥

92. కారణ జన్మడ సుగుణా
కారుడ రఘువంశజుండ కరుణాకరుడా
వీరుడ శూరుడ జీవన
సార మెరుగ జేయువాడ జగదభిరామా ॥

93. అరయంగ వైరి కాదని
అరిసోదరు డా విభీషణాఖ్యుని దయతో
దరిజేర్చు కొంటివే రఘు
వర భువి రక్షించు భక్త వరదా రామా ॥

94. శరణాగత రక్షణకును
సరసపు సంభాషణాది చాతుర్యంబున్
ధర ధర్మస్థాపనకును
పరమాత్ముడవైన నీవె ప్రభువో రామా ॥

95. సుగుణమ్ముల కాదర్శము
సగమైన నిను గని నేర్వ జాలిన జనులున్
తగినంత శ్రద్ధ జూపిన
జగతిని బ్రతుకంగ వచ్చు చక్కగ రామా ॥



96. తీరము జేరగ వాలి కు
మారుం డంగదుని రాయబారము పంపన్
కోరుచు సంధిని జూపితి
పోరునకును రాజనీతి పొందుగ రామా ॥

97. అంగన సీతకు జూపగ
ఉంగర మిచ్చియును పంపియుంటివి హనుమన్
అంగదు నంపుట కూడను
రంగము సిద్ధమ్ము చేసి రమ్మన? రామా ॥

98. వాలి సుతు నంపి చూసితి
వాలము సలుపకను సంధి అసురుని కోరన్
మేలగు హితము వినక పో
గాలము నా రావణుండు కాదనె రామా ॥

99. భక్తిని రావణుడు ఘనుడె
శక్తిని తన వర మదంబు సర్వము గూల్చెన్
రక్తిని చెడు వర్తనకును
ముక్తి నొసంగితి క్షమించి పూర్తిగ రామా ॥

100. చెడు తలచిన దశ కంఠుడు
విడిచెను మంచిని హితమును వినకనె యుండెన్
కడ కంతరించె సకలము
చెడువీడిన శుభమని తెలిసెను కద రామా ॥



101. దురహంకారము, దౌష్ట్యము
పర దారాపహరణమ్ము పాపమ్మగుటన్
ధర నపజయమ్ము పొందును
అరయంగను భక్తుడైన నంటివి రామా ॥

102. యుగయుగము నవతరించుచు
యుగ ధర్మము ననుసరించి యుగ పురుషుడవై
పగవారిని శిక్షింతువు
తగురీతిని కలియుగమ్ము దయగను రామా ॥

103. సోదరులు తనయు లెల్లర
నా దానవుడు తన కోస మాజిని బొసెన్
సోదరులకై సకలమును
ఆదర్శమ్ముగ త్యజించి తధిపా రామా ॥

104. భూమాతను మించు సహన
మా మేరునగమును మించు ఔన్నత్యమ్ము న్
నీ మోహన రూపమ్మును
ఈ మేదిని గొలుతు మయ్య ఈశా రామా ॥

105. తల దాల్చి పితరు నాజ్ఞను
తల దాల్చి గురువుల యాజ్ఞ ధరణిని నిలువన్
ఇల నాదర్శ పురుషుడని
తలతుము నిరతము కొలుతుము దశరథ రామా ॥



106. మాట నిలుపుకొని నమ్మిన
బాట నడచుట నియమమ్ము పాటించుటలో
మేటివి ఆర్తుల పాలిట
నేటికి నీ కల్పతరువు నీవే రామా ॥

107. ఎత్తిన బాణము దింపక
మొత్తము విజయమును నీవు పొందుదు వెపుడున్
ఉత్తమ గుణనిధి నిన్నే
చిత్తము నమ్ముచు కొలుతుము శ్రీ రఘురామా ॥

108. దశకంఠు దునిమి నంతనె
దిశ లన్నియు మారు మ్రోగె తీవ్ర స్థాయిన్
కుశల మని జయము పలికిరి
వశమైన యశమునకు పరవశమున రామా ॥

109. జయలక్ష్మి నంది తదుపరి
ప్రియ గృహలక్ష్మి దరి జేర ప్రేమగ చూడన్
నయనముల నీరు నిండగ
లయ తప్పెను గుండె మాట రాకను రామా ॥

110. లోకేశ్వర నియమించి
లోకాలన్నియును రిచ్చు వోవగ సీతన్
శోకాగ్నిరగిలి యున్నను
ఏకమ్మున నల పరీక్ష నెంచితి రామా ॥



111. ప్రాణాధికమైన సతిని
ప్రాణాంతక మౌ పరీక్ష పాలును జేయన్
ప్రాణేశ్వరునకు నతులిడి
ప్రాణార్పణ కగ్ని జేరె పావని రామా ॥

112. అవనిజ కగ్ని పరీక్షను
అవనీశుడ నీవు కోరె నాంతర్యమునన్
అవనిజ పాతివ్రత్యము
అవనిజనుల కెల్ల విశద మగుటకె రామా ॥

113. కోసల చేరియును ప్రజల
కోసమె పాలన యనంగ కోరిన రీతిన్
కౌసల్యానందన దయ
చూసితి వట వారి కష్ట సుఖములు రామా ॥

114. ఏలితి రాజ్యము పదునొక
వేలేండ్లు నయోధ్య శోభ వెల్లి విరియగన్
మేలైన నీదు ప్రతిభకు
ఈ లోకము సాటి లేరు ఎవ్వరు రామా ॥

115. మారాము జేయు బిడ్డల
గారాబము జేయు తండ్రి కైవడి ప్రజలన్
వారి మనంబులకును ప్రియ
మారగ రాజ్యరమ నేలు ప్రభువే రామా ॥



116. ఏలిక వయ్యును రజకుని
తేలిక మాటలకు వీడితివికద భార్యన్
పాలన ప్రజాహిత మనుచు
కాలమ్మును త్యాగ నిరతి గడిపితి రామా ॥

117. ప్రభువై జనజీవనమున
విభవమ్మును గూర్చినంత వినుతింతురు నిన్
అభిమానింతురు కోరుచు
శుభమును జయమున భయమ్ము చూడగ రామా ॥

118. ధర తండ్రికి తగు తనయుడు
గురువుకు తగు శిష్యుడౌను కూరిమితో సో
దరులకు తగు యగ్రజుడౌ
తరుణికి తగు భర్త నీవు దశరథ రామా ॥

119. అనురాగమ్మును, శాంతము
వినయమ్ము సు శిక్షణయను, వీరత్వంబున్
మనసున గాంభీర్యము, త్యా
గనిరతి నాదర్శమైన ఘనుడవు రామా ॥

120. ఇచ్చిన కలిగెడు తృప్తియు
పుచ్చు కొనగ నుండ దంచు పూర్తిగ తెలుపన్
మెచ్చుచు ధర్మాచరణను
ఇచ్చితి సందేశ మింక నిమ్మహి రామా ॥



121. అహమును వీడిన జనులకు
ఇహ పరములు నిచ్చి బ్రోచు నినకుల సోమా
మహనీయులగుట వారును
మహిలో నెల్లెడలనొందు మన్నన రామా ॥

122. ఆదర్శ మూర్తివి హరివి
నీ దయ చూరగొన గోరి నీదు శతకమున్
నాదే భాగ్యమనగ నా
వేదన తీరగను వ్రాయ విధియే రామా ॥

123. విధి జేయు వింత లన్నియు
కథలుగ భువిలో వెలయుట కందుము గానీ
సుధ లూరెడు శ్రీ రాముని
కథ మించిన కథ యితరము కలదా రామా ॥

124. శ్రీ రామ ! నీదు శతకము
సారాంశమ్ము నతి భక్తి శ్రద్ధల చదువన్
ఆరోగ్య భాగ్య మాయువు
కోరిన కోరికల దీర్చ గోరుదు రామా ॥

125. శతకము పఠించి రామా
శతనామోచ్చారణంబు సతత స్మరణన్
నతులిడ శతాధిక జయము
అతులిత సంపదల నిమ్ము అడుగకె రామా ॥

[illegible] 19-4-2006
[illegible]

[illegible]

[illegible]

[illegible]
19-4-2006.

A. KALIDAS, M.A.,B.Ed.,
Retd. HEAD MASTER
POET & WRITER
D.No. 14-68-A, Edepalli,
MACHILIPATNAM - 521 001
Krishna Dist.,
Ph: 08672-227709

ఫోన్: 08812/252734

బండ్లమూడి సత్యనారాయణ, MA
(రిటైర్డ్) రీడర్ & తెలుగు శాఖాధ్యక్షుడు,
సర్ సి.ఆర్. రెడ్డి అటానమస్ కాలేజి,
ఏలూరు

302, శ్రీ సాయిబాలాజీ రెసిడెన్సీ,
నియర్ ఆంధ్రాబ్యాంక్,
అశోకనగర్,
ఏలూరు – 534002.

సూర్యకుమారి గారూ,

నమస్కారం.

జనవరి 30 న "సాహితీ మిత్రులు" నిర్వహిస్తున్న సభలో మీ నూతన కృతులను నాకు బహూకరించారు. అదే సభలో పద్యకవిత ప్రతిభా పురస్కారం నాకు ప్రదానం చేశారు, బందరు మిత్రులు. గుర్తున్నాను కదా!

మీ "సూనృత మంజరి" "శ్రీ వేణుగానం" కృతులను చూశాను.

తారళ్యము భావములో
సారళ్యము భాషలో ప్రసన్నత గతిలో
మీ రచనల తేల్చును
నారీజనులు మోదమంద సూర్యకుమారీ!

ఇది నా స్థూలాభిప్రాయం. (గతి- గమనం, నడక)

"సూనృత మంజరి"లో చాల పద్యాలు నచ్చాయి. ముఖ్యంగా – 13, 78, 80, 125, 159 సంఖ్యగల పద్యాలు మరీ నచ్చాయి.

మీ రచనాకౌశల్యాన్ని గుర్తించి ఇవి వ్రాయాలనిపించింది. మీ అభ్యుదయాన్ని ఆకాంక్షిస్తూ –

భారతీ వరివస్యలో,
బండ్లమూడి సత్యనారాయణ
4.3.2011

కథానిలయం
KATHANILAYAM
Gramina Bank 'A' Colony
SRIKAKULAM . 532 001
Phone 08942-220069

26.2.08

శ్రీమతి వారణాసి సూర్యకుమారిగారికి,

నమస్కారం.

'బందరు కథాలయం-2' లో మీ చిరునామా చూసి ఈ ఉత్తరం.

'కథానిలయం' గురించి మీరు వినే ఉంటారు.

తొమ్మిదేళ్లుగా ఒకటే 'తెలుగుకథ'నే, తెలుగు కథకుల వివరాలను సేకరించి భద్రపరిచే లక్ష్యంతో కథకు రిఫరెన్సు లైబ్రరీగా కొనసాగుతున్న సంస్థ కథానిలయం.

మీరు మీ సరియైన చిరునామాను ధృవీకరిస్తూ ఉత్తరం రాస్తే వెంటనే మీకు కథకుల బయోడేటా ఫారం, కథానిలయం క్లుప్త పరిచయం పంపుతాం. దయచేసి, వీలైనంత త్వరగా స్పందిస్తారని ఆశిస్తూ.. — P. Sravan Kumar
for Kathanilayam.

ఉయ్యూరు,
11-10-04

[illegible]

... nativity ... [illegible]

[illegible]

[illegible] ... T.V. ... [illegible]

[illegible]

Rtd. Head master

[illegible] - 405 [illegible] - ఉయ్యూరు - PIN 521165
Ph-08676-232797

[illegible]

శ్రీ గురుకృష్ణ – జయగురుకృష్ణ

7-04-2009 సోమవారం,
శ్రీకాకుళం

శ్రీ గౌరవనీయులైన శ్రీమతి
కొటుంబ్రి శ్రీమతి వారణాసి సూర్యకు
మారి గారికి నా నమస్కారములు.

[illegible]

నమస్తే మీకు – K. Venkata Rao

"శ్రీ వేణునాద" ద్విపదకావ్య రచయిత్రి – హైదరాబాద్
శ్రీమతి వారణాసి సూర్యకుమారి గారికి 6-8-2010
డా. వి.వి.ఎల్. నరసింహారావు నమస్కారాలు!

మీరు నాకు సాదరంగా బహూకరించిన మీ ద్విపద కృతిని
సావధానంగా చదువుకొన్నాను. విషయ వివేచన దృష్ట్యా
చూడగా వ్యాస నారాయణ తీర్థులు, జయదేవాదులు
చూడగా పోతన నాథ రంగనాథులు. మీ వేణునాదములో
నాకు సాక్షాత్కరించినను) వేణుగాన శ్రవణం అనుభూతి చేశారు.
శ్రద్ధగ దీనిని చదువు వారలకు/సద్భీప జేయుచు సిరులు నయనము
శ్రీ కృష్ణాంకిత ద్విపదలలో ఆలపించారు మీరు. సిరుల సంగతి
ఏమో కాని యశము మాత్రము తప్పక సిద్ధిస్తుంది.
భాగవత కృష్ణావతార ప్రసక్తితో ఆరంభించి శ్రీకృష్ణ
తత్వగాన చైతన్య [illegible] వేణుగానం ముగించారు.
వేణుగానమునకు వివశులైనట్టి ప్రాణులు పరమాత్మ ముదమొందుచు
నృత్యప్రసాదుడు వరముల్ని పొందు అహ్లాదమున్ని గ [illegible] భక్తులము
అమ్మాయి-అబ్బాయి శ్రీ.వి. శోభను కృష్ణ భగవానుడు కరుణించాడు.
మీకు మాత్రమే కాదు, నాకూ మనశ్శాంతి కలిగింది.
ప్రొఫెసర్ ముదిగొండ వీరు, డా. రావి రంగారావు గారు, డా. మాదిరాజు
వారు, శ్రీ ధూళిపాల వారు – ఇప్పుడు నేను మీకు అభినందనములు
అందిస్తున్నవారలము. స్వీకరించండి.

వారణాసి సూర్యకుమారి గారు! వీరు
నా. కొసంగిన శ్రీ వేణునాద కృతిని
పరవశత పఠించితి; చాల ప్రమదమయ్యె;
ధన్యవాదము! వివె మీకు మాన్య చరిత!

– వి.వి.ఎల్. నరసింహారావు / 6/8/2010

గౌరవనీయులైన   [illegible] Local. మచిలీపట్నం,
10.3.2005.

శ్రీమతి, నా॥ ల॥ వారణాసి సూర్యకుమారిగారికి హృదయ పూర్వకమైన నమస్కారములు. [illegible]

[illegible]

"[illegible] సుధ" [illegible]

[illegible]

My Joy Knows no Bounds

[illegible]

మచిలీపట్నం.